
మసీదుబండలోని కమ్యూనిటీహాల్
పోలింగ్ కేంద్రంలో ఓటు వేయడానికి వచ్చిన ప్రజలు


కొత్తగూడలోని ప్రభుత్వ మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల
పోలింగ్ కేంద్రం ఉదయం పూట ఖాళీగా ఇలా..


చందానగర్‌లోని అలీఫ్ స్కూల్‌లో..


నల్లగండ్లలోని పవిత్ర ఇంటర్నేషనల్ స్కూల్‌లో..


మాదాపూర్‌లోని సీఓడీ కార్యాలయం వద్ద..
ఓటు వేసేందుకు చిన్నారులతో వేచి ఉన్న కుటుంబం


కలెక్షన్ పాయింట్‌లో అప్పగించిన ఈవీఎంలను
పరిశీలిస్తున్న శేరిలింగంపల్లి ఏఆర్‌ఓ స్నేహ శబరీష్


నల్లగండ్లలోని లక్ష్మీవిహార్ కాలనీలో
ఓటు వేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్


నల్లగండ్లలోని అక్షయ ఫౌండేషన్
స్కూల్‌లో ఓటు వేసిన జగదీశ్వర్‌గౌడ్, పూజిత


చందానగర్ సరస్వతీ విద్యామందిర్‌లో ఓటేసిన సీనియర్
నాయకుడు, వ్యాపారవేత్త ప్రతాప్‌రెడ్డి కుటుంబసభ్యులు


చందానగర్‌లోని సరస్వతీ విద్యామందిర్
పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ


హఫీజ్‌పేట్‌లోని అలీఫ్ స్కూల్‌లో క్యూ కట్టిన ఓటర్లు


పటాన్‌చెరులో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును
వినియోగించుకున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి


వివేకానందనగర్ కాలనీలో.. ఓటు హక్కు వినియోగిం
చుకున్న ఎమ్మెల్యే గాంధీ, కుటుంబ సభ్యులు


ఓల్డ్ హఫీజ్‌పేట పాఠశాలలో ..


హఫీజ్‌పేట్ పాఠశాలలో..


భెల్ ఎంఐజీ కాలనీలో ..


పటాన్‌చెరులో పోలింగ్ కేంద్రం వద్ద మాట్లాడుతున్న
బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు

ఓటెత్తని చైతన్యం

నియోజకవర్గ వ్యాప్తంగా పోలింగ్ 43.95 శాతమే

పోలింగ్ నమోదు ఇలా...

సమయం	పోలింగ్ శాతం
ఉదయం 9:00 గంటల వరకు	5.77
ఉదయం 11 గంటల వరకు	16.49
మధ్యాహ్నం 1 గంట వరకు	27.4
మధ్యాహ్నం 3 గంటల వరకు	35.55
సాయంత్రం 5 గంటలకు	41.63

సాయంత్రం 6 గంటల లోపు పోలింగ్ స్టేషన్ లోపలికి చేరుకున్న వారికి ఓటింగ్ కోసం అవకాశం ఇచ్చారు. తుది నివేదికలో 43.95 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు.

శేరిలింగంపల్లి జోన్ బృందం: జీహెచ్ఎంసీ అధికారులు ఓటు వేయాలని గేటెడ్ కమ్యూనిటీలు, మాల్స్, పార్కులు, కాలనీలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అయినా అధికారులు ఆశించిన స్థాయిలో ఓటింగ్ శాతం నమోదు కాలేదు. శేరిలింగంపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా కేవలం 43.95 శాతం మాత్రమే పోలింగ్ నమోదైంది. మొత్తం 7,58,102 ఓట్లు ఉండగా 3,33,181 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

పార్లమెంటు ఎన్నికల సందర్భంగా సోమవారం శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు క్యూకట్టారు. ఉదయం 7 గంటలకే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడం కనిపించింది. శేరిలింగంపల్లిలోని కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, చందానగర్, మియాపూర్, మాదాపూర్, హఫీజ్ పేట్ డివిజన్లలోని కాలనీలు ,బస్తీలలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

పోలింగ్ ప్రశాంతం

రాష్ట్రంలోనే అతి పెద్ద అసెంబ్లీ నియోజకవర్గమైన శేరిలింగంపల్లిలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సోమవారం ఉదయం నుంచి 633 పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ ప్రారంభమైంది. పోలింగ్ తీరును శేరిలింగంపల్లి ఏఆర్‌ఓ స్నేహ శబరీష్ ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ఉదయం కేంద్రాల వద్ద సందడిగా ఉన్నా మధ్యాహ్నం నుంచి ఓటింగ్ మందకొడిగా సాగింది. సాయంత్రం కొంత పుంజుకున్నప్పటికీ అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే తక్కువ శాతం నమోదు అయింది. నియోజకవర్గంలో సీఐఎస్ఎఫ్, గుజరాత్ ఆర్మ్‌డ్ ఫోర్స్ 550 మంది సిబ్బంది పోలింగ్ విధులు నిర్వహించారు. స్థానిక పోలీసులు పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నారు. నియోజకవర్గంలో ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

మొరాయించిన ఈవీఎంలు..

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పలుచోట్ల ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది.

- కొండాపూర్‌లోని శారదా హైస్కూల్‌లో పోలింగ్ బూత్ నంబర్ 366లో గంటన్నర పాటు ఈవీఎం మొరాయించింది. టెక్నికల్ సిబ్బంది సరి చేసిన అనంతరం ఉదయం 8.30 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది.
- చందానగర్ అలీఫ్ స్కూల్‌లో ఈవీఎం మొరాయించడంతో 30 నిమిషాలు ఆలస్యంగా ప్రారంభమైంది.
- గచ్చిబౌలి డివిజన్‌లోని టెలికాంనగర్‌లో పోలింగ్ స్టేషన్ నంబర్ 402లో ఈవీఎం మొరాయించడంతో గంట ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది.
- మియాపూర్ శారద విద్యామందిర్‌లో మధ్యాహ్నం 12.45 గంటలకు మొరాయించిన ఈవీఎం, సిబ్బంది సరి చేయడంతో గంట అనంతరం పోలింగ్ ప్రారంభమైంది.


మసీదుబండలో బీజేపీ
నాయకుడు రవికుమార్


మియపూర్‌లో.. కార్పొరేటర్
ఉప్పలపాటి శ్రీకాంత్


మాదాపూర్‌లో ఓటేయడానికి
వస్తున్న వృద్ధురాలు


తెల్లాపూర్‌లో.. ఓటు వేసిన
మహిళ

ఓటేసిన ప్రముఖులు..

పార్లమెంటు ఎన్నికలలో నియోజక వర్గంలోని పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, సినీ నటులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నాయకులు పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సరళిని పరిశీలించారు.

ఎంపీ, ఎమ్మెల్యే నవ్వులు..

హఫీజ్‌పేట్: పార్టీలు వేరయినా మళ్ళీ ఇద్దరు కలిశారు. క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకోవడం అందరినీ ఆకట్టుకుంది. నాడు బీఆర్ఎస్ ఎంపీగా .. నేడు కాంగ్రెస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ రంజిత్‌రెడ్డి పోలింగ్ సరళి తెలుసుకోవడానికి శేరిలింగంపల్లిలోని పవిత్ర స్కూల్‌కు వచ్చారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే గాంధీ అక్కడ ఎదురయ్యారు. అనంతరం పోలింగ్ సరళిపై వారు మాట్లాడారు.

ఈవీఎంల అప్పగింత

నియోజకవర్గంలోని 633 పోలింగ్ స్టేషన్లకు చెందిన ఈవీఎంలను సోమవారం రాత్రి 8 గంటల నుంచి గచ్చిబౌలి స్టేడియంలోని కలెక్షన్ పాయింట్ల వద్ద అధికారులకు అప్పగించారు.

మొదటిసారి ఓటేశాం..

యువ ఓటర్ల మనోగతం

శేరిలింగంపల్లిజోన్ బృందం: పార్లమెంటు ఎన్నికలలో భాగంగా శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో యువ ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు .ఈ నేపథ్యంలో యువ ఓటర్లు తమ మనోగతాన్ని ×సాక్షి'తో పంచుకున్నారు.

మొదటిసారి ఓటు వేశా..

మొదటిసారి ఓటు వేయడం మంచి ఎక్స్‌పీరియన్స్ అనిపించింది. ప్రజాస్వామ్యానికి మద్దతుగా ఓటు వేశాను. చేవెళ్ల బరిలో ఉన్న అభ్యర్థులపై అవగాహన ఉంది. అందరూ తప్పకుండా ఓటు వేయాలని కోరుతున్నాను.

– రితీష్, గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రి వెనుక ప్రాంతం

చాలా ఆనందంగా ఉంది

మొదటిసారి ఓటు వేయడం చాలా ఆనందంగా ఉంది. యువ ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలి. తమకు తెలిసిన వారు, కుటుంబసభ్యులు కూడా ఓటు వేసేలా చూడాలి

– లిఖిత భవాని, బీటెక్ ఫస్టియర్, చందానగర్

దేశం కోసం ఆలోచించే పార్టీనే గెలిపించాలి

దేశం కోసం ఆలోచించే పార్టీనే గెలిపించాలి. మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకున్నా, ఎంతో ఆనందంగా ఉంది. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని దేశభక్తిని చాటాలి

– సుమన్‌యాదవ్, ఖానామెట్

ఇండియన్ సిటిజన్ అయినట్టుగా ఉంది

మొదటిసారి ఓటు వేయడం అనేది ఇండియా సిటిజన్ అయినట్లు అనిపిస్తోంది. ఓటు హక్కును వినియోగించుకోవాలనే ఆసక్తి పెరిగింది. ఓటు వేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

– అక్షిత, కొండాపూర్

ఓటు వేయడం ఓ కొత్త అనుభూతి

మొదటిసారి ఓటు వేయడం అది ఒక కొత్త అనుభూతి. ఓటు వేయడానికి ఎదురు చూసినా చాలా సంతోషంగా ఉంది. అందరూ ముందుకొచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

– సిరిచందన, కొండాపూర్

ప్రజాస్వామ్యం బలోపేతానికి ఓట్లు వేయాలి

ప్రజాస్వామ్యంను బలోపేతం చేయడానికి తప్పనిసరిగా అందరూ ఓట్లు వేయాలి. కొత్తగా ఓటుహక్కు రావడం.. మొదటిసారి ఓటు వేయడం చాలా సంతోషంగా ఉంది. మా కుటుంబమంతా ఓట్లు వేసింది.

– హారిక, సురభి కాలనీ

ప్రజలకు మంచి చేసే వారికి ఓటేశా...

ప్రజలకు మంచి చేసే వారికి నా ఓటు వేశాను. మార్పు కావాలంటే అందరూ ఓటింగ్‌లో పాల్గొనాలి. మొదటిసారి ఓటింగ్‌లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. ఓటు హక్కు వచ్చినప్పటి నుంచి పోలింగ్ రోజు కోసం ఎదురు చూసి ఓటు హక్కును వినియోగించుకున్నా.

– విస్మృతరెడ్డి, డిగ్రీ ఫస్ట్ ఇయర్, చందానగర్


రితీష్, గచ్చిబౌలి
ఏఐజీ ఆస్పత్రి వెనుక ప్రాంతం


విస్మృతరెడ్డి, డిగ్రీ ఫస్ట్ ఇయర్
చందానగర్


లిఖిత భవాని, బీటెక్
చందానగర్


సుమన్ యాదవ్
ఖానామెట్


అక్షిత
కొండాపూర్


సిరిచందన
కొండాపూర్


చందానగర్‌లో.. ఓటు వేసిన కార్పొరేటర్ దంపతులు
మంజులారెడ్డి, రఘునాథ్‌రెడ్డి


శేరిలింగంపల్లిలో ఓటరు లిస్టు చూస్తున్న
బీఎల్‌ఓ అధికారులు


పవిత్ర స్కూల్ వద్ద చేవెళ్ల కాంగ్రెస్ అభ్యరి డా.రంజిత్‌రెడ్డి,
ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుకుంటున్న దృశ్యం



గచ్చిబౌలి స్కూల్‌లో ఓటేయడానికి
కుమారుడితో వస్తున్న తల్లి



పోలింగ్ కేంద్రాల వద్ద వృద్ధులకు సహకారమందిస్తున్న పోలీసులు, జీహెచ్ఎంసీ సిబ్బంది


గౌలిదొడ్డిలోని ప్రభుత్వ పాఠశాలలో ..